శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త



## సీఎం చంద్రబాబు గారికి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్2025 అవార్డు దక్కడం గర్వకారణం ; ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం** ప్రముఖ మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ అందించే ప్రతిష్టాత్మక అవార్డు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు సీఎం చంద్రబాబు నాయుడు కి రావడం రాష్ట్రానికి గర్వకారణమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఖీస్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ఖీ, ఖీస్పీడ్ ఆఫ్ డెలివెరింగ్ గవర్నెన్స్‌ఖీ వంటి విప్లవాత్మక విధానాలను అమలుచేస్తూ... రాష్ట్రంలో పెట్టుబడులకు అను కూలమైన వాతావరణాన్ని కల్పించారన్నారు. రాష్ట్రంలో పెట్టు బడుల వెల్లువ తీసుకువచ్చారని, అతి తక్కువ కాలంలోనే దాదాపు రూ.21లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం గొప్ప విషయమన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి దక్కిన గౌరవం ఈ అవార్డు అని కొనియా డారు. పారిశ్రామిక అనుకూల పాలసీలు తీసుకురావడంలో చంద్రబాబు పోషిస్తున్న పాత్ర అమోఘమని చెప్పారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందనలు



**నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం** ప్రతిష్టాత్మక మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ దిఇయర్ 2025 అవార్డును అందుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అభినందనలు తెలియ జేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా చంద్రబా బుఈ అవార్డును స్వీకరించడంపై ఆమె హర్షవ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక సంస్కరణలకు పారిశ్రామిక అభి వృద్ధికి చిరునామాగా నిలిచారని రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధా మంగా మారుస్తున్న తీరు అద్భుతమని ఆమె కొనియాడారు. ఈ బిజినెస్ రిఫార్మర్ పురస్కారం సిఎంచంద్రబాబు నాయుడు విజన్‌కు నిరంతర కృషికి దక్కిన అంతర్జాతీయగుర్తింపుగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న వినూత్న నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నా యని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతికి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కొనియాడారు.

## సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

### -ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణం - ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించడం రాష్ట్రానికి గర్వకారణమని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, పెట్టుబడుల ఆకర్షణలో ఆయన తీసుకున్న సంస్కరణలు ఈ అవార్డు ద్వారా గుర్తింపు పొందినట్లయిందన్నారు. ఎకనామిక్ టైమ్స్ వంటి ప్రముఖ ఆర్థిక పత్రిక ఈ అవార్డును ప్రధానం చేయడం ప్రత్యేకతను పెంచిందని పేర్కొన్నారు. గతంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన నాయకత్వం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఆ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తూ వ్యాపారానికి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ అవార్డు దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యానికి ప్రతీక అని అబ్దుల్ అజీజ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కాలువల మరమ్మత్తులపై వెంటనే చర్యలు తీసుకోండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** జిల్లాలో రానున్న పంటకా లానికి సాగునీటిని విడుదల చేసేలోపు కాలువల పూడికతీత మర మ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి సాగునీరు అందాలంటే ముందస్తు చర్యలు అత్యవసరమని స్పష్టం చేశారు. 2వ పంటకు సాగునీరు విడుదల నేపథ్యంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో జలాశయంలో ప్రస్తుతం ఉన్న 58 టిఎంసిల నీటిలో 49టిఎంసిలను వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దాదాపు 4.47లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన ఈ సమయంలో కాలువలు సక్రమంగా లేకపోతే నీరు చివరిదాకా చేరక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన మొంథాతుఫాన్ కారణంగా దెబ్బతినకాలువలు, చెరువుల మరమ్మత్తుల కోసం ఆత్మకూరు నియోజకవర్గంలో 199పనులకు ఎఫ్‌డిఆర్ నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ ఆపనులు ఎంతమేరకు పూర్తయ్యాయో అధికారులు ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 10కోట్లకు పైగా వ్యయంతో ఎఫ్‌డిఆర్ పనులు ప్రతిపాదించినట్లు తెలిసినా ఏ మండలంలో ఎలాంటి పనులు చేపట్టారు, వాటి పురోగతి ఏమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో సుమారు 40వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే 165చెరువులనుతక్షణహే పరిశీలించి సాగునీరు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రణాళికాబద్ధంగా పనులు వెంటనే ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు.

## శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి,శ్రీ రాజరాజేశ్వరిదేవిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు





**సంగం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** సంగంలోని తిరమనకొండపైన వెలసియున్న శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి,శ్రీరాజరాజేశ్వరిదేవిని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు శనివారం దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న జెసికి పీఠాదిపతులు రాజరాజేశ్వరనందస్వామి స్వాగతం పలికి ఆయన గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌ని పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి శాలువా కప్పి సన్మానించి,స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మైనర్లకు మోటర్‌బైకులు ఇవ్వకండి సిఐ శ్రీనివాసరావు



**బుచ్చి ఏప్రిల్ 25 ప్రభాతవార్త** పట్టణంలోని ముంబాయి రహదారిపై సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సంతోష్‌రెడ్డి వాహనాలు తనీఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనదారులకుహెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. రోడ్డుప్రమాదాల నివారణకుతీసు కోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతు జాతీయ రహదారిపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల న్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు రేష్ డ్రైవింగ్ చేస్తున్న వారిని పట్టుకొని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.ఎండకాలంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు నదులు చెరువులు వద్ద విద్యార్థులను పంపించకుండా ఇంటి వద్దనే ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఎండల్లో ఎక్కువగా ప్రయాణించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## కోవూరు సీహెచ్‌సీలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో..





**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, కోవూరు ప్రజానీకం వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద రోగుల పట్ల ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పదంతో సేవలు అందించాలన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పాలనలో వైద్య ఆరోగ్య శాఖలో కూడా ఊహించని విధంగా మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఆమె లేబోరేటరీ, ఫార్మాసిస్ట్ స్టోర్, వార్డుల్లో స్వయంగా పరిశీలించి బాలింతలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ పరిశీలనలో జిల్లా డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పరిమళ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, సాయిరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, వైద్యులు డాక్టర్ ఎస్‌కే సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ జ్యోతిప్రభ, డాక్టర్ సురేష్ ,డాక్టర్ పద్మావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ సంధ్య, స్టాఫ్ నర్సు ప్రసూనలత, తదితరులు ఉన్నారు.

## టీడీపీకి గానీ, ఎమ్మెల్యేకు గానీ ఎటువంటి సంబంధం లేదు



**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో శుక్రవారం రాత్రి జరిగిన తేలిక పాటి సమస్యను తెలుగుదేశం పార్టీకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సంబంధం ఉందంటూ ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని నిర్వాహకులు అనపల్లి శారద, సర్వేష్‌లు పేర్కొన్నారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం కుటుంబ సమస్యగా చిన్నపాటి ఘర్షణ జరిగితే దానిని భూతద్దంలో చూడడం ఎంతవరకు సబబన్నారు. ఈ తేలికపాటి ఘర్షణతో టీడీపీ పార్టీకి గానీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి గానీ ఎటువంటి సంబంధం లేదన్నారు. కుటుంబం లాంటి పార్టీలో చిన్న చిన్న సమస్యలు వస్తే వాటిని భూతద్దంలో చూడడం ఎంతవరకు సబబన్నారు. తమ గుడి అన్నా.. తామన్నా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఎంతో అభిమానం ఉందన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు ఈ గుడికి ఎమ్మెల్యే రావడం జరిగిందన్నారు. గుడి ప్రారంభోత్సవానికి కూడా ఆమె వచ్చి నిర్వాహకులను , భక్తులను ఎంతగానో మెచ్చుకున్నారన్నారు. శుక్రవారం జరిగిన ఘటన కుటుంబ సమస్య అయితే దానిని ఈ విధంగా చూపడం ఎంతవరకు సబబన్నారు. గతంలో తామంతా ఎన్నికల్లో ప్రశాంతిరెడ్డి విజయానికి కృషి చేశామన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ మందిరాన్ని మరింత అభివృద్ధి చేసేలా తమవంతుగా సహకరిస్తానని ఎమ్మెల్యే తమకుచెప్పారన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు టీడీపీ నేతలు సాయిరెడ్డి, సాయి జయంత్‌రెడ్డి, గురు మహేష్, తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసి పత్రం అందజేసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.7.50లక్షలు ఎల్‌ఓసి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆయన కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితీ ఒట్టూరు గ్రామానికి చెందిన సింగోతి రాజేష్ మెదడుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం కోమాలో ఉండి చికిత్సలు పొందుతున్నారు. ఎమ్మెల్యే సిపార్సు మేరకు ఆయన చికిత్సల కోసం సిఎం సహాయనిధి ద్వారా రూ.7.50లక్షలు మంజూరు చేయబడింది. ఈ ఎల్‌ఓసిని ఎమ్మెల్యే స్వయంగా రాజేష్ కుటుంబసభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వల్ల ఎవరూ వైద్య చికిత్సలకు దూరం కావాల్సిన పరిస్థితి, అప్పులు చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం సిఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తొందన్నారు. బాదితులు తమ సమస్యలను నా దృష్టికి తీసుకురాగా వారి పరిస్థితి పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి సిపార్సు చేయడం వల్ల ఈ ఆర్థిక సాయం మంజూరైందన్నారు. వైద్య ఖర్చులకు అవసరమైన ముందస్తు సాయం లభించడంత బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రావెల్ దోపిడి పాల్పడింది మీరు కాదా !

### సోమిరెడ్డి సూటి ప్రశ్న



**మనుబోలు ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ఎంపిల పేరుతో గ్రావిల్ దోపిడి చేసింది మీరు కాదా అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వైసిపి జిల్లా అద్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. మనుబోలు మండలం ఎల్‌ఎన్‌పురంలో శనివారం కోటి రూపాయాలతో ఏర్పాటు చేసిన త్రీపేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ప్రత్యేక పూజలలో ఆయన పాల్గోని మాట్లాడారు. అరకుపల్లి జిల్లాలో 778 కోట్లతో సర్వేపల్లి నియోజకవర్గంలో 108 కోట్లతోను ఎల్‌ఎన్‌పురంలో కోటి రూపాయాలతో త్రీపేస్ కరెంటును ప్రారంభించారు. రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ అందజేస్తున్నా మన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధికారంలో లేకపోయినా ఆయన పనులు ఆయన పనులు ఆయన చేసుకొని పోతున్నారని అన్నారు.గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో గ్రావిల్‌పేరుతో భారీ దోపిడి చేశాన్నారు. ఇళ్ళలో కూర్చుని కోట్లాదిరూపాయాలు వెనుక వేసుకున్నారని ఆరోపించారు. కందలపాడు క్వారీని మూసివేయమని అంటున్నారని అధి మూసి వేస్తే గ్రావిల్ ఎక్కడ నుండి తీసుకొని రావాలని ప్రశ్నించారు. అనంతరం కాంట్రాక్టర్ ఇల్లు కట్టకుండా డబ్బులు తిన్నాడని ఆయనకు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండలాద్యక్షులు పోన్నూరు రామకృష్ణయ్య, కనుపూరు ప్రాజక్టు చైర్మన్ మస్తాన్‌నాయుడు, బొమ్మి సురేంద్ర, కరి ఆవుల మదునాయుడు, కడియాల మురళీ మాజీ సర్పంచ్ కడియాల సునీల్‌నాయుడు,చదలవాడ కృష్ణమనాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్,వెడిచర్ల వెంకటరమణారెడ్డి, పూడ్ల రామ్మోహన్‌రెడ్డి,అమీర్‌బాషా, వెందోటి బాస్కర్‌రెడ్డి ,రాయపాటి కిరణ్ బండికట్టు రవీంద్ర తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** శనివారం నూతన డ్వామా పీడీగా బదిలీపై నెల్లూరుకి విచ్చేసిన సివి శ్రీనివాస ప్రసాద్, జిల్లాకలెక్టర్ హిమాన్షు శుక్లను శనివారం కలెక్టర్ బంగ్లాలోని తమచాంబర్లో నూతన డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు కలెక్టర్‌కు పూలబొకే ఇచ్చి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,ఏప్రిల్24,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశ యానికి ఎగువ ప్రాంతాల నుంచి శని వారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎం సిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 57.945టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 0, ఎన్‌ఎఫ్‌సికి 50,పెన్నాడెల్టా 0 క్యూసెక్కుల వంతున నీటిని విడుదలచేస్తున్నారు. ప్రస్తు తం97.701మీటర్ల మేర నీట మట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ముమ్మందు పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** రానున్న 10,15 సంవత్సరాలలో పశు సంవర్ధక శాఖ ప్రాధాన్యత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. శనివారం పడారుపల్లిలోని ఆర్‌విఎస్ కళ్యాణ మండపంలో వరల్డ్ వెటర్నరీ డే 2026ను పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ యానిమల్ హస్బండ్రీ ఆఫీసర్స్ సర్వీసెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వరల్డ్ వెటర్నరీ డే సందర్భంగా ఆహారం, ఆరోగ్యానికి సంరక్షకులుగా పశువైద్యులు అనే నినాదంతో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన తదుపరి సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి చేసి ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పసుసంవర్ధక శాఖలో రిటైర్డ్ ఉద్యోగులు యువవైద్యుల అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. జిల్లాలో కోడిగుడ్డు యొక్క వినియోగం చాలా తక్కువగా ఉందని పౌల్ట్రీ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచవలసిన అవసరం ఉందని ఆవిధంగా ప్రజలను అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ ఎకానమీలో లైవ్ స్టాక్ జిడిపి అధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడుతున్న ఎకానమీ పరంగా కంట్రీ అభివృద్ధి సాధిస్తుందన్నారు. జిడిపి పెరుగుదల ద్వారా జిల్లా, రాష్ట్రం, దేశం ఇతోధికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందదాయకమన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తి వినియోగాన్ని పెంచవలసిన అవసరం ఉందన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని మే, జూన్ నెలలో రక్తం యొక్క అవసరం పెరుగుతుందని తదనుగుణంగా రక్తదానం చేయడం సంతోషమన్నారు. రక్తదానం చేయుట ద్వారా ఇంకొకరికి జీవితాన్ని అందించినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విశ్రాంత వెటర్నరీ డాక్టర్లు నారాయణ, సుబ్బారావు, మంగేశ్వరరావు సాంబశివరావు, భాస్కర రావులను సముచిత రీతిలో సత్కరించారు. తొలిత పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్‌నాయక్ మాట్లాడుతూ ప్రపంచ పశు వైద్య దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. గత 26 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని అందులో భాగంగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కల్చరల్ ప్రోగ్రాముల్లు ఆటలు వంటివి ఏర్పాటు చేయడం జరుగుతున్నదని. ఈరోజు జరిగిన రక్తదాన శిబిరంలో సుమారు 45 మంది రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పశుసంవర్ధక అధికారిని యశోద, పసి సామర్థ్యక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - జలమే జీవనాధారం : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో ఎక్కడా కూడా నీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ ప్రత్యేకాది, కారులు, కార్యదర్శులు సమన్వ యంతో ముందుకు సాగాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. మాగుంట లేఅవుట్‌లోని క్యాంప్ కార్యాలయంలో శనివారం వేసవి సందర్భంగా ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకుని వాటికి పరిష్కారం ఇచ్చే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రెండు మూడు నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నీరు వృదా కాకుండా లీకేజీలను అరికట్టడంతో పాటు పనిచేయని బోర్లను యుద్ధప్రాతిపదిన మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి కాలంలో లోడ్ పెరగడం వలన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని అంతరాయం లేకుండా దృష్టి పెట్టాలాన్నరు. గ్రామ పంచాయతీలో ఉన్న సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వేసవి సెలవులు పూర్తయ్యే లోగా కోవూరు నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా తహసీల్దార్లు, ఎంపీడీవోలు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శించి అత్యవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



## రాజుపాలెంలో వైభవంగా శ్రీచెంచులక్ష్మీ అమ్మవారి పూజలు,పాల్గొన్న రాష్ట్ర ప్రముఖులు





**నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి కుటుంబ ఇలవేల్పు అయిన శ్రీ చెంచులక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకకు రాష్ట్ర రాజకీయాల్లోని దిగ్గజ నేతలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర తదితర ప్రముఖులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. ప్రముఖులందరూ అమ్మవారికి జరిగినప్రత్యేక అలంకార పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనం కుటుంబ సభ్యులతో పాటు భారీ సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఎరువుల కొట్లును తనిఖీ చేసిన వింజమూరు వ్యవసాయాధికారి



**ఉదయగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి బాలాజీ ఫర్టీ లైజర్స్ అనంతరం నరహరి ఫర్టిలైజర్స్‌ను గత అక్టోబర్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు యూరియా సేల్స్ స్టాక్ రిజిస్టర్‌లను, ఎన్వాయిస్ పరిశీలించడమైంది. వీరిద్దరూ చక్కగా రిజిస్టర్లు ఉపయోగించాలని, అదే విధంగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరి వ్యవసాయాధికారి వాసు, ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నారెడ్డి, ఉదయగిరి మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించి 20 పశువులకు సాధారణ చికిత్స 8 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి ఖనిజ లవణ మిశ్రమం పంపణీ చేసి 22 పశువులకు 166 మేకలకు డీవార్మింగ్ మందులను త్రాగించారు. రైతులకు పశువులో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జూనోటిక్ వ్యాధులు, ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాలు, బహు వార్షిక పశుగ్రాసాలు సాగు, 150 రూపాయలకే 50 శాతం రాయితీ 300 రూపాయల పెయ్య దూడల ఉత్పత్తి వీర్యం పై గూడూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయక సంచాలకులు డాక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, లైవ్ స్టాక్ అసిస్టెంటు, చెంగళరాయలు, తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంపు ప్రారంభం



**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** గూడూరు రెండో పట్టణ పరిధిలో ఇస్కాన్ ప్రచార కేంద్రంలో చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంపును ప్రచార కేంద్రం గూడూరు ఆచార్యులు బలభద్ర గోపాలదాసు ప్రభు అద్వర్యంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మి, పీఎం రావు దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 70 మంది పిల్లలకు పైగా హాజరయ్యారు. హరినామ కీర్తనలు, భజనలు, ఆధ్మాత్మిక కధలు, ఆటలు, భగవద్గీత శ్లోకాలు గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శేషయ్య ప్రభు,రాజా ప్రభు, రజ జీవన్ దాస్ ప్రభు, నరేష్ ప్రభు, ఇందిరా మాతాజీ, శాంతి మాతాజీ, పలువురు వైష్ణవులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన



**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** గూడూరు రెండవ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి యాప్, చిన్నారి తల్లి కార్యక్రమాన్ని నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలకు, మహిళలకు, శక్తి యాప్ పై టూ టౌన్ సిఐ మాలకొండయ్య యాప్‌ను ప్రారంభించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రెండో పట్టణ సీఐ మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత తక్షణ రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ శక్తి యాప్ ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ యాప్ ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకుని పోలీస్ శాఖ వారి సేవలను పొందాలని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, సిడిపిఓ ఎస్కే మెహబూబి, సూపర్వైజర్లు హైమావతి, శివజ్యోతి, జీఎంఎస్కే శ్రావ్య, సిఎంఎం చందన తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త కోట శివకృష్ణకు ఆర్థిక సహాయం



**గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** నెల్లూరులోని జోసెఫ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త కోట శివకృష్ణకు రూ.15,000 ఆర్థిక సహాయాన్ని గూడూరు జనసైనికులు శనివారం అంది ంచారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు, గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి కె.మోహన్ వారి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ కార్యదర్శి ఉప్పు సాయి కిరణ్, గూడూరు మండల ప్రధాన కార్యదర్శి నవీన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టసమయంలోనైనా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలబడి సహచరులకు సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. శివకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మద్యానికి బానిసై తాపి మేస్త్రీ మృతి



**నెల్లూరు క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** నగరంలోని ఎఫ్‌సిఐ కాలనీ సెంటర్ వద్ద మద్యం మత్తులో స్పృహ తప్పి పడిపోయి గంప జాను (42) అనే వ్యక్తి మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం సరస్వతి నగరకు చెందిన జాను తాపి మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని భార్య ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లగా, తన ఇద్దరు పిల్లలను చెల్లెలి వద్ద ఉంచి జాను ఒంటరిగా నివసిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన ఆయన, సరైన ఆహారం తీసుకోకపోవడంతో ఆరోగ్యం క్షీణించింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఎఫ్‌సిఐ కాలనీ సెంటర్ వద్ద మద్యం మత్తులో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం సమాచారం అందుకున్న మృతుని చెల్లెలు కల్లూరు వెంకట రత్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవాబ్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## ఎంపీపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**వింజమూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వింజమూరు మండల కేంద్రంలోని యాదవ బజార్ ఒకటో వార్డు నందు ఎన్నో ఏళ్లుగా ఆ ప్రాంతంలో సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే ఎంపీపీ హైమావతి సహకారంతో సమస్య పరిష్కారం అవుతుందని ఆ ప్రాంత వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఆ ప్రాంత వాసులకు అనుగుణంగా 100 మీటర్ల పొడవుతో 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణంకు కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం అవసరం ఉన్న ప్రతి చోట ఏర్పాటు చేయడానికి ముందుంటామని, నాణ్యతాపరంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పంచాయతీ రాజ్ ఏఈ తిరుమలయ్య వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కాంట్రాక్టర్ చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హాజరత్తమ్మ, కామాక్షయ్య, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరి బ్రహ్మయ్య వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్‌లో అన్నదానం



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు స్వర్గీయ ఆత్మకూరి బ్రహ్మ య్య ఏడవ వర్ధంతి సందర్భంగా స్థానిక అన్న క్యాంటీన్ నందు ఆయన కుమారుడు ఆత్మకూరు సాయిబ్రహ్మకుమార్తె శశిప్రియతమ్‌లు తెలిపిన ప్రకారం శనివారం ఆత్మకూరు బ్రహ్మ య్య అన్న కుమారుడు ఆత్మకూరి సంజయ్ ఆధ్వర్యంలో పేదలకు 300మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిధిగా ఆత్మకూరి బ్రహ్మయ్య మిత్రుడు, టిడిపి మూడవ కోఆప్టర్ ఇన్‌చార్జ్ అమర వేదగిరి సుబ్బరయుడు గుప్త ముఖ్య అతిధిగా పాల్గొని అన్నదానం చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ ఉద్యోగి రాధారాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రాముని ఆలయ జీర్ణోద్ధరణ పనులకు అడ్డంకులు తొలగించండి



**బిట్రగుంట ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ రామస్వామి పలెం లోని కోదండ రామస్వామి ఆలయ ఏర్పాటు చేసి దాదాపు 120 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆలయ పునరుద్ధరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయం దెబ్బతిని శిథిల వ్యవస్థకు చేరుకోవడంతో స్థానిక భక్తులు లెల్లపల్లి కిషోర్ స్థానికులు ఆలయ అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో శనివారం పనులను ప్రారంభించారు. తెల్లవారుజామున ఆలయంలోని స్వామి అమ్మవారుల చిత్రపటాలను బాల ఆలయాలలో ప్రతిష్టించారు. ఆలయ ప్రాంగణంలోని బావి పూడిక తీత పనులను చేపట్టారు. అనంతరం స్వామివారి భక్తులు కిషోర్ మాట్లాడుతూ ఆలయ పుర్ నిర్మాణానికి కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని అన్నారు. రెవిన్యూ తదితర శాఖల వారు ఆలయ నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించి సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు ధన్యాసి వెంకటేశ్వర్లు, నేలపల్లి చిన్న వెంకయ్య, వి సుబ్బమ్మ, వరలక్ష్మి, ఎల్ వెంకటరమణ, వి వరలక్ష్మి, భవాని, వై మోనిక,స్థానిక భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేపల రైతులను మోసం చేస్తున్న దళారులు ధరలతో ఆటలు ఆడితే సహించం



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చేపల రైతులను దళారులు తీవ్రంగా మోసం చేస్తున్నారని, ఇకపై ఈ దోపిడీ కొనసాగితే కఠిన చర్యలు తప్పవని వైకాపా సీనియర్ నాయకులు టంగుటూరు పద్మనాభరెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. తోటపల్లి గూడూరు మండలంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వేల ఎకరాల్లో చేపల సాగు జరుగుతున్నప్పటికీ, రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని ఆయన అన్నారు. రూప్‌చంద్, గండి, బొచ్చ వంటి చేపలకు రైతులు నిర్ణయించిన కనీస ధరలను వ్యాపారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇది స్పష్టమైన దళారుల కుమ్మక్కే అని ఆరోపించారు.

**– దళారుల దందా – రైతులపై దోపిడీ** రైతుల వద్ద తక్కువ ధరలకు చేపలు కొనుగోలు చేసి, మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ మధ్యవర్తులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని పద్మనాభరెడ్డి అన్నారు. నెలల తరబడి కష్టపడి చేపలు పెంచిన రైతుకు చివరికి నష్టం మిగులుతుండటం దారుణమని మండిపడ్డారు.

**– ఖర్చులు పెరిగి రైతు కష్టాల్లో** పెరిగిన ఫీడ్ ధరలు, అధిక విద్యుత్ బిల్లులు రైతులను కుదేలు చేస్తున్నాయని తెలిపారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో అదనపు భారం వేయడం వల్ల ఒక్కో రైతుకు నెలకు వేల రూపాయల నష్టం వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సాగు కొనసాగించడం కష్టంగా మారిందన్నారు.**– ఇక మోసం చేస్తే కఠిన చర్యలు** ఇకపై దళారులు ధరలతో ఆటలు ఆడితే సహించబోమని, అవసరమైతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని పద్మనాభరెడ్డి హెచ్చరించారు. రైతుల కష్టాన్ని దోచుకునే వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. **– సంఘాల పేరుతో స్వార్థపరుల ఆటలు – రైతులకు నష్టం** జిల్లా మంచినీటి సంఘాలు, రైతులకు ఉపయోగపడే సంఘాలంటూ కొంతమంది బాధ్యతలు తీసుకున్నా, వాస్తవానికి అవి రైతుల కోసం కాకుండా వారి సొంత ప్రయోజనాల కోసమే ఉపయోగపడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతలు చేపట్టిన వారిలో చాలామంది పారదర్శకత లేకుండా వ్యవహరిస్తూ, రైతుల సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరిత నిర్ణయాలు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘాల పేరుతో నిధులు, అధికారాన్ని వినియోగించుకుంటూ రైతులను పక్కన పెట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇలాంటి చీడపురుగులకు బాధ్యతలు ఇచ్చినా, ఇవ్వకపోయినా ఒకటేనని రైతులు మండిపడుతున్నారు. రైతులకు ఉపయోగపడే ఆలోచన, కార్యాచరణ లేకుండా కేవలం పదవుల కోసం పోటీపడే ఈ స్వార్థపరులను కూడా ఖండించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.**– ప్రభుత్వానికి డిమాండ్** రైతులకు కనీస గిట్టుబాటు ధరలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌లో పారదర్శకత తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లాలో చేపల సాగు సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ప్రారంభోత్సవ శిలాఫలకంపై రాజకీయ గోల.. పాత కక్షలేనా?



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మండలంలోని అనంతపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఒక ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, అప్పటి సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఇటీవల కూల్చివేయడం వివాదానికి దారి తీసింది. అప్పట్లో స్వయంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ శిలాఫలకాన్ని, ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న ఓ నేత తొలగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనుల కంటే రాజకీయ ప్రతీకారానికి ప్రాధాన్యం ఇస్తున్నారా అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. ప్రారంభోత్సవాలు ప్రజల కోసం కక్షలు తీర్చుకోవడానికి కాదు అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత ప్రభుత్వాల పేర్లు చెరిపేయడం ద్వారా చరిత్రను మార్చలేమని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనతో మండలంలో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## క్షయ, కుష్టు వ్యాధులను సకాలంలో గుర్తించడం ద్వారా నివారణ సులభం



**నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం :** ముందస్తు గుర్తింపు ద్వారా క్షయ వ్యాధిని, కుష్టు వ్యాధిని సకాలంలో నిర్మూలించడవచ్చని లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్కే ఖాదర్ వలీ అన్నారు. శనివారం ఆయన పలువురు వైద్యులతో కలిసి వావిలేటిపాడు ఎస్టీ కాలనీలో కుష్టు, క్షయ వ్యాదుల అవగాహన వైద్యశిబిరం నిర్వహించారు. డీఎఫ్ఐటీ, ఎన్ఎల్ఈపీ, యుఎంహెచ్‌సీ బృందాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగావైద్య బృందాలు ఎస్టీ కాలనీలోని 32 ఇళ్లను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుష్టు, క్షయ వ్యాధుల లక్షణాలు నివారణోపాయాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న ఉచిత చికిత్సల గురించి ప్రజలకు వివరించారు. వ్యాధి పట్ల భయం వీడి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు వివరించారు.

## యాదవ సంఘం నియోజకవర్గ కమిటీకి ఆనంగి అభినందనలు



**వింజమూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అఖిల భారత యాదవ సంఘం నియోజకవర్గ కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులకు వింజమూరు మండల ఉపాధ్యక్షులు ఆనంద్ రమణయ్య శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వివిధ మండలాల ముఖ్య సభ్యులుగా అంబటి వల్లభయాదవ్, సింగాల రమణయ్య యాదవ్, పాముల మహేష్ యాదవ్, దొడ్డ మహేష్ యాదవ్, మాలకొండ రాయుడు యాదవ్, కృష్ణ యాదవ్‌లు యాదవ సోదరుల ఐక్యత కోసం సంఘ అభివృద్ధి కోసం వీరంతా కృషి చేయాలని ఆనంగి ఆకాంక్షించారు.

## జిజిహెచ్ లో ముగిసిన జర్నలిస్టుల వైద్య శిబిరం

## శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు

**నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిల్లాలోని జర్నలిస్టుల కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరం శనివారంతో ముగిసింది . రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిబిరంలో హాజరైన జర్నలిస్టులకు ఈసీజీ, బీపీ , షుగర్ , థైరాయిడ్, యూరిన్, కిడ్నీ కొలెస్ట్రాల్ తదితర పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జిజిహెచ్ వైద్యులు మెడికల్ రిపోర్టులను పరిశీలించి అవసరమైన మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే .మాధవి , సమాచార శాఖ డిడి వేణుగోపాల్ రెడ్డి , సీనియర్ వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు .

## పరిసరాలను పరిశుభ్రంగా వుంచి మలేరియాను ప్రారదోలాలి

## ..సిహెచ్‌సి సూపరిడెంట్ డాక్టర్ ఆర్షియా



**రాపూరు,ఏఫ్రిల్25ప్రభాతవార్త :** ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచి మలేరియా వ్యాధిని ప్రారదోలాలని రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్షియా పిలుపునిచ్చారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా రాపూరు కో లోకేటెడ్ ప్రాధమిక ఆరోగ్య కేంధ్రం ఆధ్వర్యంలో శనివారం మలేరియా దినోత్సవ ర్యాలీ రాపూరులో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న డాక్టర్ ఆర్షియా మాట్లాడుతూమలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జ్వరం, వణుకు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్త పరిక్షలు నిర్వహించుకోవాలన్నారు. మలేరియా నివారణకు రాత్రిపూట దోమతెరలు వాడటం, ఇళ్ల చుట్టుపక్కల పరిశుభ్రంగా నీరు నిల్వ లేకుండా చూడటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియాను నిర్మూలించ వచ్చాన్నారు. ఈ కార్యక్రమలో పిహెచ్‌సి వైధ్యాధికారి డాక్టర్ జుఫీ బాను, మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.వెంకటేశ్వర రావు,హెచ్ఇఓ అబ్దుల్ సలాం, ఆరోగ్య కార్యకర్తలు కాంతమ్మ, సన్యాసమ్మ, పలువురు ఆరోగ్య సిబ్బంది, ఆశాలు తదితరులున్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి



**ముత్తుకూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన వెయ్యి కోట్ల రూపాయిలను వెంటనే చెల్లించాలని వైసిపి పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షుడు ఆలపాక శ్రీనివాసులు డిమాండ్ చేసారు. శనివారం మండలంలోని పంటపాలెంలో వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేది సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజా వినతుల వేదికలో ఉపాధి హామీ కూలీల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శివప్రసాద్, ఎంపిపి గండవరం సుగుణ, గండవరం సూరి, చెంగారెడ్డి, దిలిప్ రెడ్డి, ఎంపిటిసి విజయ కుమార్ రెడ్డి, అడలపాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్గం



**జలదంకి, ఏప్రేల్25, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతి 9వమైలులో శనివారం అలూరు మాల్యాద్రిరెడ్డికి చెందిన గడ్డివామి దగ్గమైంది. బాదితుని కదనం మేరకు గ్రామానికి చెందిన మాల్యాద్రిరెడ్డి గేదెలను మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. మూగజీవుల మేత 370మోపులు కొనుగోలుచేసి తన ఇంటి సమీపంలో వామి వేశాడు. రోజు మాదిరె ఎదావిదిగ గేదెల మేపుకై మాల్యాద్రిరెడ్డి పొలాలకు వెళ్ళాడు అయితే ఏమైందో ఏమోగాని వామినుంచి ఒక్క సారిగ మంటలు రావడం గమనించిన చుటుప్రక్కలవారు ఆర్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికి ఫలితం లేకపోవడంతో కావలి అగ్నిమాపక కేంద్రానికి సమా చారమిచ్చారు. హుటాహుటిన ఫైరింజన్ వచ్చి మంటలను అదుపుచేసింది.ఈఅగ్ని ప్రమాదంలో రైతుకు దాదాపు 80వేల వరకు నష్టం వాటిల్లినట్టు అంచన.పశుల మేత ఇలా అగ్నికి అహుతి అవడంతో పొరం ఆరైతు లబోదబో మంటున్నాడు.అదికారులు స్పందించి ఆయనను ఆదుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## ట్రాపిక్‌పై కొరడా జుళిపించిన సిఐ.



**కలిగిరి, ఏప్రేల్25, ప్రభాతవార్త ;** కలిగిరి సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కలిగిరి ట్రాపిక్‌పై కన్నేశారు. సిఐ సుబ్బారావు. కలిగిరిలో గతకొద్ది రోజులుగా ప్రజలు ట్రాపిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం,సాయంత్రాల సమయంలో బస్టాండు సెంటరులో ట్రాపిక్‌సమస్య అదికమవుతుంది. అంతేగాక పాఠశాలల సమయంలో అయితే ట్రాపిక్ సమస్య మరీ అధికంగా ఉంటుంది. దీనికి తోడుట్రాపిక్‌లో ఉండాల్సిన పోలీసులకు అదికారులు ఇతరప్రాంతాలలో డ్యూటీలు వేయడంతో ట్రాపిక్ కంట్రోలు సమస్యగానే మిగిలిఉంది. కొత్తగా వచ్చిన సిఐ అందుకనేమో మొట్టమొదట ట్రాపిక్‌పై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బస్టాం డు సెంటర్లో శనివారం సిఐ స్వయంగా నిలబడి ట్రాపిక్‌ను క్లియర్ చేయించారు. అంతేగాక తోపుడుబండ్లు, కూరగాయల షాపులను వెనుకకు జరిపించి రోడ్డు విశాలంగా ఉండేవిధంగా చేయించారు. ఇది చూసిన ప్రజలు ట్రాపిక్ కష్టాలకు ఇకనైనా చెక్ పడనుందా అంటూ గుసగుస లాడుకుం టున్నారు. సిఐతోపాటు యస్ఐ ఉమాశంకర్,ఏయస్ఐ రామచంద్రయ్య, పోలీస్ శిబ్బంది పాల్గొన్నారు.

## పొలం వివాదం ప్రాణం తీశింది : గోల్కొండతో పులో వృద్ధురాలి దుర్మరణం



**విడవలూరు,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మండలంలోని దంపూరు పంచాయతీ పరిధిలో గల గోల్కొం డతోపు గ్రామంలో పొలం వివాదం ఒక వృద్ధురాలి ప్రాణాన్ని బలితీసుకుంది. ఇందుకూరుపేట మం డలం కుడితిపాలెం గ్రామానికి చెందిన కుప్పా కామేశ్వరమ్మ (60) శనివారం మృతి చెందింది. వివరాల ప్రకారం.. కామేశ్వరమ్మకు దంపూరు పంచాయతీ గోల్కొం డతోపులో కొంత వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా కోర్టులో వివాదం కొనసాగుతోంది. ఇటీవల సంబంధిత రెవెన్యూ అధికారులు ఆ భూమిని కామేశ్వరమ్మకే కేటాయించారు. అయినప్పటికీ, అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో భూమి విషయంలో తరచూ వివాదాలు నెలకొంటున్నాయి. శనివారం కామేశ్వరమ్మ తన పొలానికి వెళ్లిన సమయంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు ఆమెతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఆమెను బలంగా నెట్టివేయడంతో కిందపడిపోయిన కామేశ్వరమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా, కొడవలూరు సర్కిల్ సీఐ కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తూ విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నిరుపేద గిరిజనులకు అన్నదానం



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ సమీపంలోని కొన్నదిన్నె గిరిజన కాలని పేద గిరిజనులకు న్యాయవాది సామాజిక కార్యకర్త తాను ఏర్పాటు చేసిన స్కాలర్ మోమోరియల్ ట్రస్టు ద్వారా తమ మామ స్వర్గీయ రాచపల్లి రామయ్య వర్ధంతి సందర్బంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున చిన్నపిల్లలు చెరువులు, కాలువలు వంటి ప్రదేశాలకు వెళ్ళకుండా పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. 12ఏళ్ళలోపు పిల్లలు అందరూ బడికి వెళ్లి శ్రద్దగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇ.పద్మావతి, లోక్‌సత్తా ఎం.మాలకొండారెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆర్ సాయి.క్రిష్ణ, ఐ.సాయికిశోర్‌లు పాల్గొన్నారు.

## దుగ్గిరెడ్డి వెంకట్ రెడ్డికి పూర్ణ నంది అవార్డు




**రాపూరు,ఏఫ్రిల్25ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని, రామకూరు గ్రామ నివాసి అయిన దుగ్గిరెడ్డి వెంకట్ రెడ్డికి పూర్ణ నంది తెలుగుతెజం అవార్డును ఆందజేశారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి శిల్ప కళావేధికలో సిరాజ్ అకాడమి నిర్వహించిన పూర్ణనంది తెలుగు తేజం అవర్స్ 2026లో బాగంగా వారు బంగారు నంది అవార్డును వెంకట్ రెడ్డికి ఆందజేశారు. ఈయన వెంకటగిరి నియోజవకర్గం వైయస్ఆర్‌సిపి వాలంటీర్ల విభాగం అధ్యక్షుడు అయిన దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డికి స్వయానా సోదరుడు. ఉన్నత చదువులు చదువుకున్న వెంకట్ రెడ్డి ఆమెరికాలో స్థిరపడి నటనపై తనకున్న మక్కువతో 2022లో గాలోడు మొదటి సినిమాగా సీని ప్రవేశం ఆరగ్రేటం చేశారు. ఎన్నో మంచి పాత్రలు అనేక చిత్రాలో చేయడంతో పాటు సీనీ నిర్మాతగా కొత్త నటులను ప్రోత్సహిస్తున్నరు. ఈ సందర్బగా అనేక మంది ప్రముఖులు, పలువురు, రాజకీయ, సీని పరిశ్రమ ప్రముఖులు పాల్గోన్న ఈ కార్యక్రమంలో ఆయనకు బంగారు నంది అవార్డు ఇవ్వడంతో పాటు ఆయన సోదరుడు దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డిని కూడా ఈ సందర్బంగా ఘనంగా సన్మానించారు. మండల వాసికి బంగారు నంది అవర్డు రావడం పట్ల మండలంలోని పలువురు రాజకీయాలకు అతీతంగా దుగ్గిరెడ్డి సోదరులను అభినందించారు.

## ఆదూరుపల్లిలో పురుగు మందులషాపు తనీఖి



**చేజర్ల ఏఫ్రిల్ 25 ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో ఉన్న మార్క్ఫెడ్ ఆగ్రో సర్వీస్ సెంటర్ పురుగుల మందుల షాపును జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిణి మారుతీదేవి శనివారం ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఈ సందర్భంగా పురుగు మందుల షాపులో అన్ని రికార్డులను తనీఖి నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు రైతులకు నాణ్యమైన పురుగుమందులను అందజేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులను రైతులకు అందించాలని తెలిపారు. పురుగుమందుల షాపుల యజమానులు అక్రమాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చక్రవర్తి మండల వ్యవసాయశాఖ అధికారి పిఎస్ హిమబింధు పాల్గోన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షునిగా ఆనంగి



**వింజమూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ కమిటీలో వింజమూరు మండల అధ్యక్షునిగా ఆనంగి రాజేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీలకు అతీతంగా యాదవ సంఘం సభ్యులు విద్య వైద్య రంగాలలో సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు సంఘ నియమ నిబంధనలకు లోబడి కృషి చేయగలరని పలువురు ఆకాంక్షించారు. పలువురు యాదవ నేతలు, కార్యకర్తలు ఆయనకు మనసారా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదువులు పొందాలని కోరుకున్నారు.

## మహేంద్రనాథ్‌కు నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణం క్రిస్టియన్ పేటకు చెందిన మతకుమల్లి మహేంద్రనాథ్ ఉత్తర క్రియల కార్యక్రమం శనివారం వారి నివాస ంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని మహేం ద్రనాథ్ చిత్రపటానికి ఊలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. వారి కటుంబసభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్, నియో జకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కమార్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద 5కెరన్ నేడే

**ఆత్మకూరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి 5కెరన్ ప్రారంభమవుతుందని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో జనగణన 2027 పై ప్రజల్లో జనగణన ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తామన్నారు. కావున ఈకార్యక్రమంలో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత, విద్యార్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

## వైసిపి మాజీ మంత్రుల వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు



**ఆత్మకూరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** జగన్‌తీరు , వైసిపి నేతల తీరు గురిగింజ సామెతలా ఉందని రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు దోచుకొని నేడు కూటమి ప్రభుత్వంపై పడి ఏడుస్తున్నారని ఆత్మకూరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తెలిపారు. రాయలసీమ పర్యటనలో వైసిపి మాజీమంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కాకాణి గోవర్ధన్‌రెడ్డి,బుగ్గన రాజేంద్రలు రాయలసీమలో పర్యటిస్తూ ఆప్రాంతంలో రైతులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శిస్తూ అదే క్రమంలో తమ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈసందర్భంగా నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి ఇసుక, మట్టి ఇతర ఏ ఆర్థిక వనరులను ఏది వదలకుండా దోచుకొని నేడు కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం హాస్యాస్పదంగాఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో పర్యటిస్తున్న వైసిపిమాజీమంత్రులు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వీరు తీరు మార్చుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిలాష్‌సన్నీ సేవలు చిరస్మరణీయం



**కోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** నేషనల్ క్రిస్టియన్ యూత్ ప్రెసిడెంట్, దివంగత అభిలాష్ సన్నీ సేవలు చిరస్మరణీయమని దైవ సందేశకులు సంజయ్‌రాజేష్ అన్నారు. శనివారం కోట మండలం విద్యానగర్‌లోని హోలీప్రేయర్ చర్చిలో రెవరెండ్ అభిలాష్ సన్నీ 5వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ రాజేష్ మాట్లాడుతూ అభిలాష్ సన్నీ అతి చిన్న వయస్సులోనే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని చెప్పారు. ఆయన భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోలీప్రేయర్ చర్చి బిషప్ రెవరెండ్ ప్రదీప్‌కుమార్, స్వరూపడిన్ని, డాక్టర్ మేరి సుజాత, పలు గ్రామాల పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## చిట్టేడు పిహెచ్‌సిలో ప్రపంచ మలేరియా దినోత్సవం



**కోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని కోట మండలం చిట్టేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. దోమ కుట్టడం వల్లే ఈ వ్యాధి వస్తుందని చెప్పారు. దోమ వలన ముప్పు పొంచి ఉందన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు ఏ లోటు లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తాం

– ఆలయ ఛైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై కొలువదీరి ఉన్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంకురార్పణతో ప్రారంభమవుతాయని ఛైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తేదీ నుడి మే 6వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. తాను ఛైర్మన్ అయిన తరువాత జరుగుతున్న స్వామివారి తొలి ఉత్సవాలుగా, భక్తులకు ఏ లోటు రానివ్వకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా ఉత్సవాల సమయానికి ఘాట్ రోడ్డు వెంబడి విద్యుత్ దీపాల ఏర్పాటుకు దాతల సహకారంతో శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలన్నీ తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, వైద్య శిబిరాల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలతో పాటు భక్తులకు భద్రత కల్పించే దిశగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పగడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రవాణా కోసం నెల్లూరులోని ములుమూడి బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పించామన్నారు. అలాగే భక్తులకు అన్నదానం ఏ లోటు లేకుండా జరిగేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుల ఆదేశానుసారం భక్తులకు స్వామివారి శీఘ్ర దర్శనం జరిగేలా ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందని వివరించారు.

## కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు

– త్వరలో పండ్ల మార్కెట్ ప్రారంభం – కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నెల్లూరులోని మద్రాసు బస్టాండ్ వద్దనున్న పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులను అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పండ్ల మార్కెట్ అభివృద్ధికి గత ఏడాది నవంబర్ 14న స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 45.50 లక్షలతో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. షాపుల మరమ్మత్తులు ఆధునీకరణకు మరో 1.01 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం పనులు పూర్తయి ప్రారంభ దశకు చేరుకున్న తరుణంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. పండ్ల మార్కెట్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. వ్యాపారస్తులకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషి చేస్తారని పండ్ల మార్కెట్ వ్యాపారులకు భరోసా కల్పించారు. ఆశించిన మేర మరో పది రోజుల్లో పనులు పూర్తి కానున్నాయని త్వరలోనే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఫ్రూట్ మార్కెట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, ఏఎంసీ ఛైర్మన్ రాపూర్ శేఖర్, 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, ఏఎంసీ మార్కెట్ కమిటీ సభ్యులు సాయి లక్ష్మణ్, శివకుమార్, భీమ తాటి సుధాకర్, గునుకుల విజయలక్ష్మీ, కుప్పా ప్రసన్న, తుళ్లూరు బాబు, తుళ్లూరు శైలజ, దాసరి లక్ష్మీ, నెల్లూరు వెల్ఫేర్ ఫ్రూట్స్ అసోసియేషన్ సభ్యులు, టీడీపీ నాయకులు దాసరి రాజేష్, మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్ట్ ఆపరేటర్‌పై దాడి చేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి




**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న దళిత యువకుడు అనుపల్లి రమేష్‌పై మత్స్యకార యువకులు విచక్షణారహితంగా ఇనుప రాడులతో దాడిచేశారని వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసుతో పాటు 307సెక్షన్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏళ్ళుసాల్మన్‌రాజు, ప్రముఖ అంబేద్కరిసుట ఓలేటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్‌మట్లాడుతూ మన్నగదిన్నెకు చెందిన రమేష్ విధులు నిర్వహిస్తున్న సమయంలో లైన్‌మెన్ ఎల్సీ తీసుకున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేయగా ఇదే కారణంతో రమేష్‌పై దాడిచేయడం అమానుషమని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. లేనిచో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ముసలి నరేంద్ర, వై.బాలు, కాకి మల్లి,అరగల నారాయణ అనుపల్లి సుందరం, నక్కా గిరి, జె.వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాను అంతం చేసే దిశగా కృషి



**ఉదయగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని డీఎంఓ డాక్టర్ అసుందర్ ఆదేశాల మేరకు ఉదయగిరి సబ్ యూనిట్ పరిధిలోని డాక్టర్ శివకల్పన రెడ్డి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషాద్ బాబు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే నినాదంతో 2030 నాటికి మలేరియా రహిత సమాజ స్థాపనకు ప్రతి శుక్రవారం ఫ్రైడే అని నిశ్శబ్దతతో పాటించాలని రాత్రి సమయాల్లో దోమతెరలు వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివకుమారి వెంకటేశ్వర్లు, హెచ్‌వీ అంకమ్మ, ఎంపీహెచ్‌ఎస్ చెన్నయ్య, ఎంఎల్‌హెచ్‌పీ కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి అవసరాలపై ప్రత్యేక అధికారుల సమావేశం



**కలిగిరి,ఏప్రేల్25, ప్రభాతవార్త;** వేసవికాలంలో వచ్చే మంచినీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశపై శనివారం కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేక అదికారుల సమావేశం జరిగింది .యంపిడిఓ ప్రత్యూష అద్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఈవేసవిలో ఏఏగ్రా మాలలో, పంచాయితీలలో నీటిఎద్దడి నెలకొనిఉంది. నీటి ఎద్దడి ఉన్న చోట్ల ఎలాంటి చర్యలు తీసుకోవాలి,ప్రజలకు తాగునీటి ఎద్దడిలేకుండా తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగాతాగునీటి టెస్టింగ్ కిట్స్,రిజిష్టర్ల నిర్వాహణ,వనరులు,కేటాయింపు,బోర్లు మరమ్మత్తులుకొరకు గ్రామ పర్యటనలు సమావేశంలో చర్చించారు.వీటన్నిటిపై వచ్చే శనివారంలోపు పూర్తి నివేదికతో మరలా జరిపే సమావేశానికి అందరు అదికారులూ హాజరుకావాలన్నారు.ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యు ఏఇ జిలానిబాష, ఇరిగేషన్ ఎఇ శ్రీనాద్,ఎఓ జ్యోతిర్లక్ష్మి,డుప్యూటీ యంపిడిఓ రామారావు,పిడిలు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు.. పిల్లలపై నిఘా లేకపోతే ప్రమాదాలే! : సీఐ దుర్గాప్రసాద్



**కొడవలూరు,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కొడవలూరు సర్కిల్ సీఐ దుర్గాప్రసాద్ సూచించారు. సర్కిల్ పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాల్లో 7, 8, 10వ తరగతులతో పాటు డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు సెలవుల్లో ఎక్కువగా ఇంటి వద్దే ఉన్నప్పటికీ బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అనే విషయాలను తప్పనిసరిగా గమనించాలని చెప్పారు. ఇంట్లో చెప్పకుండా స్నేహితులతో కలిసి గుంటలు, కాలువలు, చెరువులు, సముద్రాల్లో ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రతి ఏడాది మునిగిపోయే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రమాదాలకు దారితీస్తుందని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పిల్లలపై కచ్చితమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు, విడవలూరు ఎస్సైలు కోటిరెడ్డి, నరేష్ పాల్గొన్నారు

## శ్రీరాముని దర్శించుకున్న సోమిరెడ్డి



**వెంకటాచలం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** మండల పరిధిలోని కంటేపల్లి గ్రామంలోని గంగిరెద్దు కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముని ఆలయంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. వేద పండితులు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించి సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డకు చెంచు రామయ్య, రమేష్, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక దారి చూపండి.. దళితుల వేదన వినిపించదు?

:పీజీఆర్ఎస్ ఫిర్యాదుకూ స్పందన శూన్యం



**విడవలూరు,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మండలంలోని వరిణి గ్రామం అరుంధతివాడ కాలనీ ప్రజలు స్మశానవాటికకు దారి లేక ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరణించిన వారిని అంతిమ సంస్కారాలకు తీసుకెళ్లేందుకు సరైన మార్గం లేక సావు–బతుకు అనుభవాలు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని చెబుతున్నారు. పూర్వికుల కాలంలో స్మశానవాటికకు వెళ్లే బాట ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ మార్గం ఆక్రమణకు గురై పూర్తిగా కనుమరుగైందని స్థానికులు చెబుతున్నారు. దీంతో చనిపోయిన వారి మృతదేహాలను పంట పొలాల గుండా తీసుకెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని దళితులు వేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పీజీఆర్ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతి పత్రం సమర్పించినా,కొన్ని రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కాలనీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తక్షణమే స్పందించి స్మశానవాటికకు రహదారి ఏర్పాటు చేయాలని, ఆక్రమణలను తొలగించి పాత బాటను పునరుద్ధరించాలని జిల్లా అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు

## గీతాంజలి పాలిసెట్ నమూనా పరీక్ష విజేతలకు నగదు బహుమతులు



**కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 19వ తేది జరిగిన పాలిసెట్ నమూనా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా బహుమతుల పరస్కారం అందజేశారు. ఈ సందర్భంగ కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న పోటీతత్వానిన వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ నమూనా పాలిసెట్‌లో నెల్లూరు మూలాపేటకు చెందిన అక్కరపాక అకిల మొదటి బహుమతి 10 వేలు నగదు, జ్ఞాపిక, రెండవ బహుమతిగా కోవూరు వేమారెడ్డి తోటకు చెందిన వెంకట్ అనిల్‌కు 6 వేలు, జ్ఞాపిక, మూడవ బహుమతి కోవూరు మండలం గుమ్మలదిబ్బకు చెందిన పల్లా వెంకటసాయి అపర్ణకు 4 వేలు, జ్ఞాపిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

## మెట్ట సాగులో పంటలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాలి

– గిట్టుబాటు ధర కల్పించాలి – బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** తృణధాన్యాలు, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు , ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లాలో సాగులో ఉన్న పొగాకు మొక్కజొన్న, పత్తి పంట లను బీజేపీ నేతలతో కలిసి పలు చోట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న , పత్తి పొగాకు పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెల్లడించారు. జిల్లాలో మెట్ట ప్రాంతాలలో సాగు చేసిన పంటలకు గత ఏడాదితో పోలిస్తే రైతులు పొగాకు 1 కేజీకి 15 రూపాయల నష్టానికి విక్రయాలు సాగిస్తున్నారని చెప్పారు. అలాగే మొక్కజొన్న పంట కనీస మద్దతు ధర రూ.2400 ఉండగా క్వింటాలకు రూ.1800లకే విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు. వ్యవసాయం లాభసాటిగాఉండేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నరాల సుబ్బారెడ్డి, బి.మురళీరెడ్డి, తిరుపతి నాయుడు, ముని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఖత్నా కార్యక్రమంలో పాల్గొన్న కాకాణి



**నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** నెల్లూరు సిటీ పరిధిలోని 42 వ డివిజన్ లో సిద్దిక్ భాయ్ ఆధ్వర్యంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ముస్లిం సంప్రదాయం ప్రకారం అత్యంత పవిత్రమైన సామూహిక ఖత్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, చిన్న పిల్లలను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు"డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరులో ఘనంగా నిర్వహించిన సామూహిక ఖత్నా కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన మాజీ మంత్రి కాకాణికి ,శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన ముస్లిం, మైనార్టీ నేతలుఇస్లామిక్ సంప్రదాయంలో ఖత్నా అనేది చాలా పవిత్రమైన కార్యక్రమం మహమ్మద్ ప్రవక్త బోధనల ప్రకారం, మనిషి బాహ్యంగా శుభ్రంగా ఉంటేనే మనస్సు పవిత్రంగా ఉంటుందనే నమ్మకానికి ఇది నిదర్శనం అని పేర్కొన్నరూ పేద ముస్లిం బిడ్డలకు ఖత్నా కార్యక్రమం నిర్వహించడంతో పాటు మందులు, పౌష్టికాహారాని అందజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సిద్దిక్ బాయ్ ని అభినందించిన కాకాణిస్తోమత లేని పేద ముస్లిం కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో సిద్దిక్ భాయ్ ఆధ్వర్యంలో ఈ సామూహిక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినంద నీయం.కేవలం నెల్లూరు నుంచే కాకుండా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 250 మందికి పైగా పిల్లలు ఈ ఉచిత ఖత్నా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంసొంత నిధులతో ప్రతి ఏటా నిర్వహిస్తూ, పేద ముస్లింలకు సాంప్రదాయ రీతిలో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్న మా సిద్దిక్ బాయ్ కి అల్లాహ్ దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, పేద ముస్లిం కుటుంబాలకు అండగా నిలిచే శక్తి, స్థాయి,భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నారు .

## ఘనంగా ఐఏసిఈ సక్సెస్ మీట్




**నెల్లూరు,ఏప్రిల్25ప్రభాతవార్తవిద్య :** నగరంలోని స్థానిక అనురాగ్‌హోటల్‌లో ఐఏసిఈ సక్సెస్‌మీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరూ పల్గొన్నారు.ముఖ్య అతిధిగా ఛైర్మన్ ఎన్.వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుశాఖ డైరెక్టర్ ఎన్.భక్తవత్సలరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నగర కార్యాలయాన్ని సందర్శించిన ఏడిదబాబి



**నెల్లూరు,ఏప్రిల్25 ప్రభాతవార్త విద్య :** ఆల్‌ఇండియా మెగా యూత్‌ఫోర్స్ జాతీయ కన్వీనర్ ఏడిద బాబి శనివారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని జనసేన పార్టీ నగర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు బాబికి సాధర స్వాగతం పలికారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మెగా అభిమానులకు కంచుకోట అయిన నెల్లూరు జిల్లాలో నూతన మెగా కమిటీలతో ప్రజల్లోకి మరింత విరివిగా చొచ్చుకుపోవాలని, జిల్లా రాజకీయాల స్థితిగతులు తదితర అంశాలను వారు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నలిశెట్టి శ్రీధర్, షేక్.ఆలియా, అజయ్‌బాబు, సాయి మోహన్, చిత్తూరు రాము, ఆముదాల సుమంత్, ముజకర్ అలీ, ప్రభుసాయి, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహణ



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడిన పాలీసెట్ 2026 పరీక్షను శనివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిసెట్ పరీక్షను పట్టణపరిధిలో రెండు కేంద్రాలలో నిర్వహించగా 749మంది రిజిష్టర్ అవ్వగా 656మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగిందన్నారు. పరీక్ష నిర్వహణ పరిశీలన కోసం ప్రత్యేక పర్యవేక్షక బృందాలను ఏర్పటు చేయడైనదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేశామని వేసవి కారణంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లును ముందస్తుగా పూర్తి చేశామన్నారు. రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన అధికార యంత్రాంగం సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రోడ్డుకు అడ్డంగా ట్రాన్స్‌ఫార్మర్ అవస్థలు పడుతున్న ప్రజలు



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి గుర్రంవారివీధిలోని ఉష నర్సింగ్‌హోమ్ ఆసుపత్రి యాజమాన్యం తమ అవసరాల కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు నడిచే రోడ్డుకు అడ్డంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంపై స్తానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం దావరా నిత్యం పాతూరు, జొన్నయగుంట, జాతీయ రహదారి వద్దకు, కావలి రూరల్ మండలంలోని పలు గ్రామాలకు వందలాది మంది ప్రజలు వాహనదారులు అనునిత్యం ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గంలో కళాశాలలు, పాఠశాలలు ఉండడంతో అధికసంఖ్యలో విద్యార్థులు, రాకపోకలు సాగిస్తుంటారు. అయితే నర్సింగ్‌హమ్ యాజమాన్యం తమ సొంత ప్రయోజనాల కోసం రోడ్డుపైనే ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయడంతో ప్రమాదకరంగా మారాయి. ఈ అక్రమ ఏర్పాటు విషయం తెలిసి కూడా విద్యుత్, మున్సిపల్ శాఖ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు క్షేత్రస్తాయిలో పర్యవేక్షణ చేయకపోవడానికి యాజమాన్యం చెల్లించిన ముడుపులే కారణమని పట్టణంలో చర్చ నడుస్తోంది. ప్రజల ప్రాణాలకు ముప్పు పొంది ఉన్నా అధికారులు చూసిచూడనటుల వ్యవహరించడంపై సర్వత్రా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించాలని ప్రజాప్రయజనాలకు విఘాతం కలిగిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ నివాసులు ఆదిరెడ్డి మీరారెడ్డి, మౌనిక దంపతుల కుమార్తె మహాన్యశ్రీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం స్థానిక తుఫాన్ నగర్‌లో సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుతున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు మహాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా విందుబోజనం ఏర్పాటు చేసిన ఆదిరెడ్డి మీరారెడ్డి, మౌనిక దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోయి వృధాఖర్చులు చేయకుండా పేద విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పుట్టినరోజు జరుపుకుంటున్న మహాన్యశ్రీకి సంయుక్త సేవా సంస్థ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

## కావలి సబ్‌జైలులో న్యాయవిజ్ఞాన సదస్సు



**కావలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కావలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కావలి సబ్‌జైల్‌లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌నిన్హా హాజరై మాట్లాడారు.ఖైదీలు చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనతో నడుచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఇ.సాయిప్రసాద్, పిఎల్‌వి ఆశోక్, జైలు సూపరింటెంట్ చినసుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో "డొక్కాసీతమ్మ" చలివేంద్రం ప్రారంభం




నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య శనివారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో జనసేపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకులకిషోర్,ఏఎంసి డైరెక్టర్,గునుకుల విజయలక్ష్మీదంపతుల ఆధ్వర్యంలో డొక్కిసీతమ్మ చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నేత తుపాకుల మునెమ్మ పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. గునుకుల కిషోర్ మాట్లాడుతు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు నేడు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అలాగే ఈ చలివేంద్రాన్ని ఆ నాటి ప్రజా రాజ్యం పార్టీ స్థాపించిన సమయంలో మెట్టమెదటి టిక్కెట్ తీసుకున్న వెనుకబడిన వర్గానికి చెందిన మహిళా తుపాకుల మున్నెమ్మ టిక్కెట్ తీసుకుందని, తమ పార్టీ అధినేత అప్పట్లోనే ప్రజారాజ్యం పార్టీ ఉన్న సమయంలోనే వెనుకబడిన తరగతుల వారి అభివృద్దికి పెద్ద పీట వేయటం జరిగిందన్నారు. ఇటీవల ఓ నాయకుడు చేసిన దీక్షల్లో మరో వర్గానికి చెందిన నాయకుడు ఇష్టమెచ్చినట్టు మాట్లాడటం జరిగిందన్నారు. వారికి కనువిప్పు కలిగించాలని నేడు వెనుకబడిన తరగతులకు చెందిన తుపాకుల మున్నెమ్మ స్వయంగా వచ్చి చలివేంద్రాన్ని ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. ఈ వేసవి పూర్తి అయ్యే వరకు తమ సొంత నిధుతలో ప్రజలకు ఈ చలివేంద్రం ద్వారా చల్లని మజ్జిన అందించటం జరుగుతుందన్నారు. అందరూ ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లూబోర్డ్స్ సంస్థ అధినేత వేముల శివకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నాయకులు,కార్24 ట్రావెల్స్ నిర్వాహకులు అర్రెడ్దుల అశోక్, చిట్టమూరు ప్రవీణ్‌రెడ్డి, రుషి యాదవ్, హేమచంద్ర, నాగేంద్ర, బాలూ, రాఘవ, మనోజ్, శ్రీకాంత్, వర్షాచలం రాజేష్, హరి, వర్షన్, ప్రతాప్, వీరమహిళలు నందిని, సుభాషిని, సాయి, లక్ష్మీ, వాణి, లత, భవాని, ఆమని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఏమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి వర్ధంతి కార్యక్రమం



నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య నెల్లూరు మాజీ ఏమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఆనం కుటుంబ సభ్యులు, ఆనం అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని స్థానిక ఆనం సెంటర్‌లోని ఆనం వివేకానందరెడ్డి గృహంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి, ఆనం సోదరుడు ఆనం రామనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మంత్రి ఆనం మాట్లాడుతు తమ సోదరులు వివేకానందరెడ్డి పరమపదించి 8 సంవత్సరాలు పూర్తైందటే నమ శక్యం కావటం లేదన్నారు. ఆయన భౌతికంగా మా మధ్యలేకపోయినా మా ఆలోచనల్లో సుస్థిరంగా ఉంటారని పేర్కొన్నారు. ఆనంకు నివాళులు అర్పించిన వారిలో ఆనం కైవల్యారెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, ఏసీసుబ్బారెడ్డితదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మే2న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీకాత్యాయని మాత వ్రతం



నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య మే2 వ తేదీ నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వులసియున్న శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి లయంలో శ్రీ కాత్యాయని మాత వ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఆలయ పాలక మండలి చైర్మన్ కోట గురుబ్రహ్మంపేర్కొన్నారు. శనివారం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈ వ్రతాన్ని ఆలయ ప్రధాన అర్చకులు,నిత్యఅగ్నిహోత్రి లలితా శివకుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నామన్నారు. పెళ్లికానివారు, వివాహం రద్దుఅయిన వారు, జాతకంలో కుజదోషం ఉన్నవారు కుజ,రాహు మహర్దశలు జరుగుతున్నవారు, అష్టమస్థానాల్లో పాపాగ్రహాలు ఉండి ఇబ్బందులు పడుదుతన్న వారు ఎవ్వరైనా స్త్రీ,పురుషులు ఈ వ్రతంలో పాల్గొనవచ్చని తెలిపారు.ఈ వ్రతంలో పాల్గొన దలచిన వారు ఎర్రిని వస్త్రాలు కట్టుకుని, పంచపాత్ర పల్లెం, పండ్లు తెచ్చుకోవాలని సూచించారు. తోలుత వారివారి పేర్లను ఆలయంలో నదుచేసుకోవాన్నారు. మరిన్ని వివారలకు 9885323306,6301230362 నెంబర్స్ కు కాల్‌చేయాలని కోరారు. అలాగే కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకని నేడు సాయంత్రం నగర పురవీధుల్లో వివిధ రకాల మేళతాళాలతో, నగరోత్సవాన్ని అత్యంతం వైభవంగా నిరర్వహించనున్నామన్నారు. అందరూ పాల్గొని పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోశదికారి వోమ్మిన జనార్ధన్‌రావు, గౌరవ సలహాదారులు ఎంపి.ఆంజనేయులు, సభ్యులు మునగా వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, దర్శి వెంకటజయప్రకాష్, కారంశెట్టి ప్రవీన్‌కుమార్, కొత్త వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వేదగిరిలో నేటి నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు

### - వేదగిరి క్షేత్ర మహిమను తెలుసుకుందాం



నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త నెల్లూరుకు పశ్చిమాన 12కిలో మీటర్ల దూరంలో పచ్చని ప్రకృతి అందాల నడుమ, పవిత్ర పినాకిని తీరానికి దక్షిణ భాగాన కూతవేటు దూరంలో కొలువుదీరి ఉన్న శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.ఈ మహత్తర వేడుకలను నేడు అంకురార్పణతో మొదలు పెట్టేందుకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు సిద్ధమయ్యారు. ఆదిలక్ష్మీ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు వెలసియున్న ఈ క్షేత్రం 1500 సంవత్సరాల క్రితంపల్లవ రాజులు నిర్మించఇనట్లు చరిత్ర చెబుతోంది. పూర్వం సప్త మహర్షులు స్వామివారి ప్రీత్యర్థం యాగాలు నిర్వహించారు. యాగాంతంలో వైశాఖ శుద్ధ చతుర్ధశి స్వాతి నక్షత్రం నాడు కశ్యప మహర్షికి శ్రీ స్వామి వారు సాయం సంధ్యా సమయంలో జ్యోతి రూపంలో దర్శన మిచ్చారని పురాణాలు వెల్లడిస్తున్నాయి. స్వామి దర్శనం ఇచ్చిన ప్రదేశంలో కశ్యపుడు శ్రీ స్వామివారిని ప్రతిష్ఠించాడని బ్రహ్మాండ పురాణంలో ఉంది. సప్త మహర్షులు యాగం చేసిన స్థలంలోనే మహర్షుల పేరు మీదుగా ఏర్పడిన ఏడుకోనేర్లు నేటికి మనకు ఈ క్షేత్రంలో కనిపిస్తాయి. యాగ ప్రారంభాన శ్రీ మన్నారాయణుడికి ప్రీత్యర్థం ప్రతిష్ఠించిన శ్రీ గోవిందరాజ స్వామి వారు నేటికి కోనేటి తీర్థాల ఒడ్డున కొలువై ఉండడం విశేషం. శ్రీ కృష్ణార్జునుల చేత తరమపడ్డ అశ్వద్ధామ తలదాచుకున్న గుహలు ఇక్కడ ఉన్నాయని స్థల పురాణంలో ఉంది. 1500 సంవత్సరాల క్రితం స్వామి వారు జ్యోతి రూపంలో దర్వనమిచ్చిన గుహనే పల్లవ రాజులు గర్భాలయ మండపాలుగా మలిచారు. దేవాలయాన్ని సింహాకారంగా నిర్మించారు. మన రాష్ట్రంలోని నరసింహ క్షేత్రాలలో జీవ కళ ఉట్టిపడే విధంగా కనిపించే శిలామూర్తులున్న క్షేత్రం ఇదేనని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించిన బక్తులు కొనియాడతారు.

**ఉత్సవాలు ఇలాః** ఆదివారం అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమైన ఘట్టాలు, ఈ నెల 30వ తేదీ హనుమంత సేవ, మే 1వ తేదీ రాత్రి 12గంటలకు బంగారు గరుడ సేవ, 2వ తేదీ కళ్యానం,3వ తేదీ దేవరపాలెం పురవీధులలో స్వామివారి రథోత్సవం,అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని దేవాలయ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి,ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు విజ్ఞప్తి చేశారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో ఘనంగా పార్కిన్సన్స్ వ్యాధి అవగాహన సదస్సు







నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త-వైద్యం పార్కిన్సన్స్ వ్యాధి అగాహన మాసం సందర్బంగా నెల్లూరులోని మెడి కవర్ హాస్పిటల్స్, సిప్లా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. ఎంఓజే అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు,పెద్దసంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు . ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ దీక్షాంతి నారాయణ మాట్లాడుతూ పార్కిన్సన్స్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**ముందస్తు గుర్తింపుః** వణుకు, నడకలో అస్థిరత, శరీర కండరాలు బిగుసుకుపోవడం వంటి లక్షణాలను ప్రారంబ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని డాక్టర్ వివరించారు.

**జీవనశైలి మార్పులుః** మందులతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం, ఫిజియోథెరపీ, పోషకాహారం తీసుకోవడం ద్వారా పార్కిన్సన్స్ రోగులు సాధారణ జీవితాన్ని గడపవచ్చని సూచించారు.

**మానసిక ధైర్యంః** వ్యాధి సోకిన వారిలో కుంగుబాటు కలగకుండా కుటుంబ సభ్యుల మద్దతు చాలా అవసరమని డాక్టర్ దీక్షాంతి నారాయణ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోగుల కోసం కొన్ని ప్రత్యేక వ్యాయామాలు, మూవ్‌మెంట్ ఆఫ్ జాయ్‌లో భాగంగా వినోదాత్మక కృత్యాలను నిర్వహించారు. అనంతరం రోగులు అడిగిన సందేహాలకు డాక్టర్ న్యూరో సర్జన్ ఉదయ్ నివృత్తి చేశారు. ఎమడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు క్లస్టర్ హెడ్ జి.రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్కిన్సన్స్ బాధితుల కోసం ప్రత్యేక సౌకర్యాలు,నిపుణులైన వైద్య బృందం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషెంట్స్ హాస్పిటల్ డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది, సిప్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆనంకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ



నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య శనివారం నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో ఆనం అభిమాన సంఘం నాయకులు ముజీర్ ఏర్పాటు చేసిన ఆనం 8వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెపాకా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ఆనం చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పర్వతరెడ్డి మాట్లాడుతు రాజకీయాల్లో పేద వానికి అండగా ఉంటూ తన రాజకీయ పాఠశాల నుండి అనేక మంది నాయకులు నగరానికి అందించిన గొప్ప నాయకులు ఆనంవివేకాందరెడ్డి అని, ఆయన నేడు మనమధ్య లేకపోవటం బాధాకరమన్నారు. ఆనం అభిమానుల ఆకాంక్ష మేకరు తమ వైకాపా పార్టీ అధికారంలోని వచ్చిన వెంటన నగరంలో స్వర్గీయ ఆనం వివేకానందరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మారధాన్ విజేతని అభినందించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య అల్ట్రా మారధాన్‌లో విజేతగా నిలిచి తెలుగుబుక్స్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకున్న కృష్ణచైతన్య పూర్వవిద్యార్ధి అనిల్‌ను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. శనివారం ఎమ్మెల్సీని అనిల్ ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు తెలుగుబుక్స్ ఆఫ్ రికార్డు నిర్వహించిన 127 కిలోమీటర్ల అల్ట్రామారధాన్‌ను అనిల్‌సునాయాసంగా సాధించటం సంతో షంగా ఉందని,భవిష్యత్‌లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## మంత్రులు చవకబారు ప్రకటనలు మానుకోవాలి

### - వైసీపీ నేత రాధాకృష్ణారెడ్డి



కోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రజల మెప్పు పొందలేక సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన మంత్రులు చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన విద్యానగర్‌లో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు చవకబారు ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పద్ధతి మానుకోవాలని, లేనిపక్షంలో మునుముందు ఇదే పరిస్థితి మీరు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. టిడిపి నేతలు సూపర్‌సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. టిడిపి మంత్రులు జుగుప్సా కరంగా మాట్లాడటం శోచనీయమన్నారు. రాష్ట్ర రాజధానిగా మావిగన్ ఉపయోగాలపై వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజన్ ప్రజల్లోకి స్పష్టంగా వెళ్లిందన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు దస్తగిరి హత్యను వాడుకుంటున్నారని ఆరోపించారు. అబద్ధాలను ప్రచారం చేయడమే కూటమి ప్రభుత్వం మంత్రులకు అలవాటుగా మారిందన్నారు. వయస్సు పెరిగే కొద్దీ సీఎం చంద్రబాబు నీచంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

## విద్యుత్ శాఖలో పారదర్శక ప్రమోషన్లు

### - నెల్లూరు సర్కిల్‌లో ఒకేసారి 46మందికి ప్రమోషన్లు - జిల్లాలో కొత్త రికార్డు
### - మెరిట్- కమ్- సీనియారిటీ ఆధారంగా భారీ ప్రమోషన్లు
### - 46 మంది సిబ్బందికి పదోన్నతులు



నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త - వైద్యం నెల్లూరు సర్కిల్ పరిధిలో ఒకే సారి 46 మంది సిబ్బందికి ప్రమోషన్లు కల్పించినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ సందర్బంగా శనివారం నెల్లూరులోని విద్యుత్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ కమ్ సీనియారిటీ ప్రాతిపదికన ఈ ప్రమోషన్లు కల్పించబడినట్లు వివరించారు. నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, గూడూరు, ఆత్మకూరు, కోవూరు, కావలి, ఎంఆర్‌టీ డివిజన్‌లలో పనిచేస్తున్న ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందిని పరిగణలోకి తీసుకొని, పారదర్శకంగా మెరిట్ కమ్ సీనియారిటీ జాబితా రూపొందించి ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

**ఈ ప్రమోషన్ల వివరాలు ఇలా ఉన్నాయిః** జూనయర్ లైన్‌మెన్‌ల నుండి అసిస్టెంట్ లైన్‌మెన్‌లుగా -1, అసిస్టెంట్ లైన్‌మెన్ నుండి లైన్‌మెన్‌గా -25, లైన్‌మెన్ నుండి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా -17, లైన్ ఇన్‌స్పెక్టర్ నుండి సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా -2, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ నుండి మరింత ఫోర్‌మెన్ స్థాయికి -1 ఈ విధంగా ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు కల్పించడం గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన తెలిపారు. మెరిట్ కమ్ సీనియారిటీ జాబితా తయారీలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ బాల చంద్ర, పర్సనల్ ఆఫీసర్ సురేష్ వారి టీం, అలాగే అన్ని డివిజన్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వారి హెచ్‌ఆర్ టీమ్ సభ్యులు విశేష కృషి చేసి,అత్యంత నిష్పక్షపాతంగా ప్రక్రియను పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రమోషన్లు పొందిన ఉద్యోగులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరింత సమర్ధవంతంగా సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి, డైరక్టర్ టెక్నికల్ గురవయ్య, కార్పొరేట్ ఆఫీస్ హెచ్‌ఆర్‌టీ టీమ్ అందించిన సహకారినిక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కోవూరులో ప్రజాస్వామ్యం చచ్చిపోయింది




నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గంలో జరుగుతు న్న సంఘటనలు చూస్తుంటే అసలు ప్రజాస్వామ్యం ఉందా అనే అను మానం కలుగుతుందని కోవూరు నియో జకవర్గ వైఎస్ఆర్సిపి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ అనూప్ రెడ్డి, బుచ్చి రెడ్డిపాలెం కన్వీనర్ సతీష్ రెడ్డి, కొడవలూరు కన్వీనర్ శేషగిరి రావు,జిల్లా రైతువిభాగం అధ్యక్షులు నరసింహా రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, zptc శ్రీలత, మాజీసర్పంచ్ ఉమా, జనార్దన్, చెంచురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సమక్షంలో భక్తులు దేవాలయంలో ఉండగా వారి సమక్షంలో కొట్టుకునే సంస్కృతి నియోజకవర్గంలో మొదటిసారి చూస్తున్నామన్నారు. ఆ వీడియోలు ఎక్కడ బయటపడి వైరల్ అవుతాయని భక్తులను చెదరగొట్టారు అన్నారు. వెంటనే సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ ని తీసుకు వెళ్లారన్నారు. ఈ విషయంపై నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. ఎమ్మెల్యేకు అధికారం ఇచ్చింది ప్రజలకు పరిపాలన చేయమని అంతేగాని, ప్రశ్నిస్తే కేసులు పెట్టడం జైలుకు పంపడం తప్ప ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కోవూరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. కోవూరు పంచాయతీ కార్యదర్శి అనేక అక్రమాలకు, అవకతవకలకు పాల్పడుతుంటే ఎమ్మెల్యే దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ రెండు ఏళ్లలో కోవూరు నియోజకవర్గంలో ఎప్పుడూ జరగని సంఘటనలు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో నీళ్లు రాలేదు అని కార్యదర్శిని అడిగితే మహిళలను ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎక్కడ పనిచేసిన ప్రతి కార్యాలయంలో రికార్డులను మాయం చేయడంలో దిట్ట అన్నారు. ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం పంపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆయంలో 150 కోట్లు పెట్టి సచివాలయం నిర్మించామని, వాటిలో పది శాతం ఏదైనా అభివృద్ధికి ఖర్చు పెట్టారా అని నిలదీశారు. కోవూరులో రౌడీయిజం, గుండాయిజం, మాదకద్రవ్యాలు వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి చెప్పిన సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేశారని, మీరు చెప్పినవి అమలు చేశారని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ని కోరారు. ప్రజల కోసం వైఎస్ఆర్సిపి నాయకులు గానీ, కార్యకర్తలు గానీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. తప్పులు సరిదిద్దుకోకపోతే ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## 1 నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు



నెల్లూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త-విద్య మే 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేయటం జరిగిందని జిల్లా క్రీడాధికారి ఎస్‌కే.జసీం పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక ఏసి స్టేడియంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా 56 కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. 24 రకాల క్రీడాంశాలలో 22మంది వ్యాయామ ఉపాధ్యాయులు, 27మంది సీనియర్ క్రీడాకారులు, 7మంది జిల్లా క్రీడాప్రాధికారసంస్ద శిక్షకులచే ఈ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. రాష్ట్ర క్రీడాప్రాధికారసంస్ద ఆదేశాల మేరకు మే 1 నుండి మే 31 వ తేదీ వరకు 31 రోజులపాటూ ఈ శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నామని, ఈ శిబిరాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని భవిష్యత్‌లో జిల్లాస్థాయి ఎంపికల్లో ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదిర్శ ఎం.దేవిక తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి





కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త : సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన ఎన్టీఆర్ వైద్య విభాగాన్ని తనిఖీ చేసి రోజుకు ఎన్ని సర్జరీలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో రోగుల బంధువులతో ముఖాముఖి నిర్వహించి ఆస్పత్రిలో వైద్యసేవలపై ఆరాతీశారు. జనరల్ సర్జరీ, ఆపరేషన్ థియేటర్, ఈసీజీ, మందుల గది, తదితర విభాగాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలను సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపడుతూనే ఉన్నామన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో 24 గంటలు వైద్యసేవలు అందించేలా దానికి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ పరిమళకు ఆదేశాలిచ్చారు. ప్రస్తుతం కోవూరు సీహెచ్‌సీలో గైనకాలజీ పోర్టు లేదని, వెంటనే భర్తీ చేసేలా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆస్పత్రి పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ప్రజలు చెత్త వేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చెత్త వేయకుండా ఉండేందుకు ఆస్పత్రి ప్రహరీ గోడను ఎత్తు పెంచాల్సి ఉందని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రసూతి వార్డు కేంద్రంలో బాలింతలు, గర్భవతులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలపై ప్రశ్నించారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి పండ్లు పంపిణీ చేశారు.ఈ పరిశీలనలో జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ పరిమళ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, సాయిరెడ్డి,తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్,ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సు నీల్, వైద్యులు డాక్టర్ ఎస్‌కే సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ జ్యోతిప్రభ, డాక్టర్ సురేష్ ,డాక్టర్ పద్మావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ సంధ్య, స్టాఫ్ నర్సు ప్రసూనలత, తదితరులు ఉన్నారు.

## సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి



కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో శనివారం సాయంత్రం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయుడు డాక్టర్ వేమిరెడ్డి అర్జున్‌రెడ్డి వార్డు పర్యటన కార్యక్రమాన్ని చేపట్టారు. పడుగుపాడులోని ప్రతి ఇంటికి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల చొరవతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు మండలంలో వీపీఆర్ నేత్ర కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని ఎంపీ, ఎమ్మెల్యేతో మాట్లాడి సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఈ సందర్బంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అంతకుముందు గ్రామ పొలిమేర నుంచి అర్జున్‌రెడ్డిని పడుగుపాడు నాయకులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు టీడీపీ నాయకులుపెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, విన్నకోట రాధాకృష్ణ, రమేష్ యాదవ్, డి. శ్రీనివాసులు నాయుడు, జహంగీర్, మైనార్టీ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## ఎరువుల గోదాములో ఆకస్మిక తనిఖీలు



కోవూరు, ఏప్రిల్ 25ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ఎరువుల హోల్‌సేల్ దుకాణాలు గోదాములను శనివారం సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేన, మండల వ్యవసాయాధికారిణి రజని, డీఆర్సీ వ్యవసాయాధికారి రామ్మోహన్‌లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు పలు గోదాముల్లో రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్బంగా దేవసేన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు సరఫరా చేయాలని, ఎక్కడా కూడా నిబంధనలకు విరుద్ధంగా చర్యలు చేపట్టరాదన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులకు ఎరువుల విషయంలో ఎటువంటి అనుమానాలు లేదా సమస్యలు ఉంటే సమీపంలో ఉన్న వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రతి గోదాములో స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. వీటితో పాటు లైసెన్సులు, రిజిస్టర్లు తప్పక ఉండాలన్నారు.

## విఎస్‌యూ కళాశాలలో అట్టహాసంగా 16వ వార్షికోత్సవం

### ముఖ్య అతిథులుగా ఎంపీ బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే సోమిరెడ్డి




వెంకటాచలం ఏప్రిల్ 25 ప్రభాతవార్త విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ (వీఎస్‌యూ) కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు హాజరై సందడి చేశారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఎస్‌యూ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు డా. బీదమస్తాన్ రావు యాదవ్, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డా.కె.సునీత, గౌరవ అతిథులుగా జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి. వెంకట లక్ష్మమ్మ, కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. విజయ, డీన్ డా.ఆర్.ప్రభాకర్ పాల్గొన్నారు. అతిథులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అతిథుల ప్రసంగాలు విద్యార్థులకు దిశా నిర్దేశం ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు: ఆచార్య అల్లం శ్రీనివాసరావు (VC): కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి (Skill Development) పై ప్రత్యేక దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. డా.బీద మస్తాన్‌రావు యాదవ్ (MP): యువతకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని,క్రమశిక్షణతో కూడినకృషి ఉంటేనే ఉన్నతశిఖరాలను అధిరోహించగలరని ఆకాంక్షించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (MLA): విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని, సమాజ శ్రేయస్సు కోసం విద్యను వినియోగించాలని కోరారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకతో వీఎస్‌యూ ప్రాంగణంలో కోలాహల వాతావరణం నెలకొంది.

## యువతకు విపిఆర్ పౌండేషన్ క్రీడా సామాగ్రి పంపీణి



బుచ్చి ఏఫ్రిల్ 25 ప్రభాతవార్త యువతను క్రీడల పట్ల ప్రోత్సహించడమే విపిఆర్ పౌండేషన్ లక్ష్యం అని , శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని,సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులకు అండగా నిలుస్తున్న కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కోవూరు శాసనసభ్యురాలు ఆమె క్యాంపు కార్యాలయంలో బుచ్చిరెడ్డిపాళెం పట్టణ యువతకు క్రీడా కిట్లను అందజేసి కార్యక్రమం నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని 20 వార్డుకు చెందిన యువలకు విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో 20 క్రికెట్ కిట్లు,20 వాలిబాల్ కిట్లును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పంపీణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యువత క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతి వార్డులోని యువతకు నాణ్యమైన క్రీడా సామాగ్రిని అందించడం ద్వారా వారిలోని ప్రతిభను ప్రోత్సహించడమే విపిఆర్‌పౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, కౌన్సిలర్ అందె ప్రత్యూషా,తాళ్ళ వైష్ణవి, కౌన్సిలర్ రహమత్, బెళ్ళం మల్లారెడ్డి, హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా యువతనాయకులు కిషోర్, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.